# 13-A

## సంగ్రహణాత్మక మదింపు - 1 (2017 - 18)

## ప్రథమ భాష - తెలుగు

## పార్టు - ఎ & బి

తరగతి: 8 | (గరిష్ఠ మార్కులు: 80) | సమయం: 2.45 గం॥

విద్యార్థులకు సూచనలు :

1. ప్రశ్నపత్రంలో (పార్ట్ ఎ , బి) రెండు విభాగాలుంటాయి.
2. పరీక్ష ప్రారంభంలోనే పార్ట్ - ఎ తో పాటు పార్ట్ - బి పేపరు కూడా ఇవ్వబడుతుంది.
3. ప్రశ్న పత్రము (పార్ట్ ఎ & బి) చదువుకోవడానికి 15ని.లు జవాబులు రాయడానికి 2.30ని సమయం ఉంటుంది.
4. పార్ట్-ఎ లోని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి. పార్ట్-బి లో ప్రశ్నలకు సమాధానాలు ప్రశ్న పత్రంలోనే రాయాలి.
5. పార్టు - ఎ లో రెండు సెక్షన్లు ఉంటాయి.
6. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయాలి.
7. సమాధానాలు స్పష్టంగా రాయాలి.

మార్కులు : 60 | పార్ట్ - ఎ

### అవగాహన - ప్రతిస్పందన

1. ఈ కింది పద్యాన్ని పాదభంగం లేకుండా పూరించి భావం రాయండి. 1X8=8 మా ॥

అమిత పరాక్రమంబును ...................................... సంతసంబునన్

(లేదా)

చదువది యెంత గల్గిన ...................................... నేర్చునటయ్య భాస్కరా!

ఈ కింది పరిచిత గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 4X1=4 మా ॥

ఉమ్మడి కుటుంబాల్లో పిల్లలందరికీ ఒకేసారి భోజనాలు వడ్డించడం అనేది మహా సరదాగా ఉండేది. ఆడవాళ్ళకు అదో అవధానం చేసినంత పనయ్యేది. ఆటపాటల్లోనూ అవసరాలను నెరవేర్చుకోవడంలోనూ ఒకరితో ఒకరు పోటీపడేవారు. కాని పెద్దల కనుసన్నలలో, భయభక్తులతో క్రమశిక్షణలో ఉండేవారు. ఏం కావాలన్నా, ఏదైనా జరిగినా అమ్మమ్మ, నానమ్మలను చేరేవారు. వాళ్ళు కూడా ప్రేమతో దగ్గరికి తీసుకొనేవారు. అసలు కంటే వడ్డీయే ముద్దుకదా! అలా "కలిసి ఉంటే కలదు సుఖం" అనే సూత్రం ఆధారంగా సమష్టి కుటుంబం, కుటుంబ వ్యవస్థకు బలాన్ని చేకూర్చేది.

ప్రశ్నలు:

2. పిల్లలు ఎందుకు పోటీ పడేవారు?
3. పిల్లలు ఎవరి కనుసన్నల్లో ఉండేవారు?
4. కుటుంబ వ్యవస్థకు బలాన్ని చేకూర్చే సమష్టి కుటుంబ సూత్రమేది?
5. పై పేరా ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

**ఈ కింది అపరిచిత గద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి 4×1=4 మా ॥**

నన్నయాదులు భారతాన్ని ఆంధ్రీకరించినారు. మొల్ల, భాస్కరాదులు రామాయణాన్ని అందించినారు. నాచన సోమన, మారన వంటి వారు పురాణాలను అనువదించినారు. వీరెవ్వరూ తమ పురాకృత శుభాధిక్యంపల్ల భాగవతాన్ని తెనిగించలేదు. దీనిని తెనిగించి పునర్జన్మ లేకుండా తన జన్మను సఫలం చేసుకుంటానని ఆకాంక్షించినాడు పోతన. వేయి నిగమాలు చదివినా సుగమం కాని ముక్తి భాగవత నిగమం పఠిస్తే అత్యంత సుగమం అని విశ్వసించినాడు. ఆ ముక్తి వాంఛే భాగవత రచనకు మూలం.

ప్రశ్నలు:

6. నన్నయ్య ఏ గ్రంథాన్ని ఆంధ్రీకరించారు?
7. పురాణాలను అనువదించిన వారెవరు?
8. పోతన భాగవత రచనకు మూలమేది?
9. పై పేరా ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

**ఈ కింది పరిచిత గేయాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 4×1=4 మా ॥**

నాలో కదలే నవ్యకవిత్వం
కార్మిక లోకపు కల్యాణానికి
శ్రామిక లోకపు సౌభాగ్యానికి
సమర్పణంగా, సమర్చనంగా
త్రిలోకాలలో, త్రికాలాలలో
శ్రమైక జీవన సౌందర్యానికి
సమానమైనది లేనే లేదని
కష్టజీవులకు కర్మవీరులకు
నిత్యమంగళం నిర్దేశిస్తూ
స్వస్తి వాక్యములు సంధానిస్తూ...

ప్రశ్నలు:

10. కవి తన నవ్యకవిత్వం ఎవరికోస మంటున్నారు?

11. దేనికి సమానమైనది లేదు?

12. కవి ఎవరి కళ్యాణం కోసం తన కవిత్వమన్నాడు ?

13. పై గేయం ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

**ఈ కింది అపరిచిత గేయాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 4X1=4 మా ॥**

ఉపకారికి నుపకారము
విపరీతము గాదు సేయ వివరింపంగా
నపకారికి నుపకారము
నెప మెన్నక సేయువాడు నేర్పరి సుమతీ!

ప్రశ్నలు:

14. ఉపకారి లక్షణం ఏమిటి?

15. 'అపకారి' అనే పదానికి వ్యతిరేకపదం పై పద్యంలో ఉంది. వెతికి రాయండి.

16. ఈ పద్యం ఏ శతకం లోనిది?

17. పై పద్యం ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

**వ్యక్తీకరణ - సృజనాత్మకత 36 మార్కులు**

**ఈ కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో జవాబులు రాయండి. 2X2=4 మా ॥**

18. 'అమ్మకోసం' పాఠ్యభాగ కవిని గురించి మీకు తెలిసిన విషయాలు రాయండి.

19. పిల్లలు సమాజంలో నిలదొక్కుకోవడానికి వారికి కుటుంబ నేపథ్యం ఎలా ఉపయోగపడుతుంది?

**ఈ కింది వ్యాసరూప ప్రశ్నలకు జవాబులు రాయండి. 4X8=32 మా ॥**

20. మాతృదాస్య విముక్తికోసం గరుడుడు చేసిన సాహసాన్ని మీ సొంత మాటల్లో రాయండి.

(లేదా)

మంచితనం అంటే ఏమిటి? కొందరిలో మీరు గమనించిన మంచి తనాన్ని గూర్చి రాయండి.

21. కుటుంబ వ్యవస్థ బాగా కొనసాగడానికి మీరేం చేస్తారు?

(లేదా)

సమాజంలో వ్యష్టి, సమష్టి కుటుంబాలున్నాయి. వీటిలో మీరు దేన్ని ఇష్టపడుతున్నారు? ఎందుకో కారణాలు రాయండి.

22. ఉపాధ్యాయులు మనల్ని హద్దుల్లో ఉండమంటారు. అలా ఉండడం వల్ల మనకు కలిగే ప్రయోజనాలేమిటి?

(లేదా)

హద్దులు - హద్దులు నాటికలో మీకు నచ్చిన హాస్య సంఘటనను రాయండి.

23. అమ్మకోసం పాఠం ఆధారంగా గరుడునికీ, కద్రువ కుమారులకూ మధ్య జరిగిన చర్చను సంభాషణ రూపంలో రాయండి.

గరుడుడు: అన్నలారా! నా తల్లికి దాస్యం పోయే మార్గం చెప్పండి.

కాద్రవేయులు: గరుత్మంతా! నీవు అంతు లేని .......

(లేదా)

వేసవి సెలవుల్లో మీరు మీ స్నేహితుల ఇంటికి వెళ్ళారు. ఆ కుటుంబం మిమ్మల్ని ఎంతో ప్రేమగా చూసుకుంది. ఇంటికి తిరిగి వచ్చాక మీ స్నేహితులకు కృతజ్ఞతలు తెలుపుతూ లేఖ రాయండి.

Regd.No. | | **13-B** | Marks: | |

# సంగ్రహణాత్మక మదింపు - 1 (2017 - 18)

## ప్రథమ భాష - తెలుగు

## పార్టు - బి

తరగతి: 8 (గరిష్ఠ మార్కులు: 20)

| విద్యా ప్రమాణాలు | అవగాహన - ప్రతిస్పందన | వ్యక్తీకరణ - సృజనాత్మకత | భాషాంశాలు | మొత్తం | గ్రేడు |
|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య | 1 - 17 | 18 - 23 | 24 - 43 | | |
| కేటాయించిన మార్కులు | 24 | 36 | 20 | 80 | |
| పొందిన మార్కులు | | | | | |

విద్యార్థి పేరు : ...................................................... క్రమ సంఖ్య : ...........................

విద్యార్థులకు సూచనలు :

1. ఇవ్వబడిన ప్రశ్నలకు తగిన సమాధానాలు బ్రాకెట్లలో గుర్తించండి.
2. (పార్ట్-బి) కి సంబంధించిన సమాధానాలు ఈ ప్రశ్నపత్రం నందే రాసి (పార్ట్-ఎ) సమాధాన పత్రమునకు జతచేసి ఇవ్వవలెను.

**భాషాంశాలు : (20 మార్కులు)**

గీత గీసిన పదాలకు సరైన సమాధానాలు బ్రాకెట్లలో గుర్తించండి. **20 × 1 = 20**

24. <u>నభమున</u> దట్టమైన మేఘాలు విస్తరించాయి. (అర్థాన్ని గుర్తించండి) ( )

ఎ) అరణ్యం బి) పిడుగు సి) ఆకాశం డి) సర్పం

25. అనాటి రైతులు పొలాన్ని <u>హలంతో</u> దున్నేవారు (అర్థాన్ని గుర్తించండి) ( )

ఎ) నాగలి బి) కలం సి) బలం డి) జలం

26. మంచి పనులు చేస్తే <u>కీర్తి</u> వస్తుంది. చెడ్డ పనులవల్ల ________ వస్తుంది. ( )

(వ్యతిరేక పదాన్ని గుర్తించండి)

ఎ) అశాంతి బి) అపకీర్తి సి) భుజకీర్తి డి) మంచిపేరు

27. <u>పుత్తడి</u> అంటే కొందరు బాగా ఇష్టపడతారు. (పర్యాయపదాలు గుర్తించండి) ( )

ఎ) హృదయం, ఎద బి) పుష్పం, సుమం సి) శరీరం, దేహం డి) హేమం, స్వర్ణం

28. మిడుతలు <u>చిచ్చు</u>పైకి ఎగిసిపడ్డాయి. (పర్యాయపదాలు గుర్తించండి) ( )

ఎ) గంప, బుట్ట బి) చేయి, హస్తం సి) అగ్ని, వహ్ని డి) పాము, సర్పం

29. ఏనుగు తన <u>తొండం</u>తో రవి <u>చేయి</u> పట్టుకుంది. (నానార్థ పదం గుర్తించండి) ( )

ఎ) కరం బి) ఘటం సి) గుణం డి) పక్షం

30. <u>ఖగము</u> ఆకాశంలో సంచరిస్తుంది. (నానార్థ పదాలు గుర్తించండి) ( )

ఎ) ఎరుపు, కాంతి బి) జెండా, ఇల్లు సి) సూర్యుడు, గుర్రం డి) పక్షి, బాణం

31. ఎప్పటికైనా <u>ధర్మం</u> జయిస్తుంది. (వికృతిని గుర్తించండి) ( )

ఎ) అధర్మం బి) దానం సి) దమ్మం డి) ధాత్రుత్వం

32. అన్నం తినడానికి <u>చిట్టచివర</u> ఉండకూడదని పెద్దలంటారు. (సంధిరూపం గుర్తించండి) ( )

ఎ) చిట్టు+చివర బి) చిరు+చివర సి) చిట్టి+చివర డి) చివర + చివర

33. శ్రామికుల <u>విషాదాశ్రువులను</u> తుడిచే నాయకత్వం గొప్పది (సంధి నామం గుర్తించండి) ( )

ఎ) గుణసంధి బి) సవర్ణదీర్ఘ సంధి సి) వృద్ధి సంధి డి) యణాదేశ సంధి

34. ద్రుతప్రకృతికాలకు, పరుషాలు పరమైతే సరళాలు ఆదేశంగా వస్తాయి అనేది
కిందివాటిలో ఏ సంధికి సంబంధించిన సూత్రం ( )

ఎ) సరళాదేశసంధి బి) గసడదవాదేశ సంధి సి) ఆమ్రేడిత సంధి డి) అత్వసంధి

35. విద్య<u>వలన</u> వివేకం పెరుగుతుంది. (విభక్తి గుర్తించండి) ( )

ఎ) చతుర్థీ విభక్తి బి) సప్తమీ విభక్తి సి) పంచమీ విభక్తి డి) షష్ఠీ విభక్తి

36. రాజు చెప్పిన విధంగా <u>రాజభటులు</u> నడచుకోవాలి (విగ్రహవాక్యం గుర్తించండి) ( )

ఎ) రాజు కొరకు భటులు బి) రాజు వలన భటులు

సి) రాజు చేత భటులు డి) రాజు యొక్క భటులు

37. భరతభూమిపై <u>నాలుగు వేదాలు</u> వెలిశాయి (సమాసనామం గుర్తించండి) ( )

ఎ) ద్విగు సమాసం బి)బహుద్రీహి సమాసం సి) ద్వంద్వసమాసం డి) అవ్యయీభావ

38. **'రామ'** (పదానికి గురులఘువులు గుర్తించండి) ( )

ఎ) U I I బి) I U సి) U I డి) UU

39. రాజు అన్నం తిని బడికి వెళ్ళాడు (అసమాపక క్రియ గుర్తించండి.) ( )

ఎ) అన్నం బి) బడి సి) వెళ్ళాడు డి) తిని

40. విమల తెలివైనదీ, అందమైనదీ (ఏ రకమైన వాక్యమో గుర్తించండి.) ( )

ఎ) సంశ్లిష్ట వాక్యం బి) సంయుక్త వాక్యం సి) విధ్యర్థకవాక్యం డి) సందేహార్థక వాక్యం

41. కింది వాటిలో సంశ్లిష్ట వాక్యానికి ఉదాహరణ ( )

ఎ) రజియా పాట పాడుతూ ఆడుకుంటున్నది. బి) గోపీ పరీక్ష రాశాడు

సి) రవి నిద్రలేచాడు కాని ముఖం కడుక్కోలేదు. డి) అజిత శైలజ అక్కాచెల్లెళ్ళు

42. హక్కులు – బాధ్యతలు : (సొంత వాక్యం రాయండి).

________________________________________

________________________________________

43. చదువు – మార్గం (సొంత వాక్యం రాయండి).

________________________________________

________________________________________